క్లుప్తంగా

నియామకం

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ భాషాభ్యాసన అభివృద్ధి సమితి జిల్లా నూతన కార్యవర్గం కన్వీనర్‌గా బైరి నరసింహాస్వామిని ఏకగ్రీవంగా నియామించారు. గౌరవ సలహాదారులుగా గడ్డం లక్ష్మయ్య, చీకోటి శ్రీనివాస్, కోకన్వీనర్లుగా మురళి, సురేష్, రాములు, ప్రతాప్, కార్యవర్గ ప్రతినిధులుగా రాజబాబు, భుజేంద్రచారి, రాంసింగ్, సదయ్య, కట్టస్వామి, పావని, రాధికలను ఎన్నుకున్నారు.

బీజేఎస్‌ఎఫ్‌లో చేరికలు



భూపాల్లపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని వివిధ సంఘాలకు చెందిన యువకులు శుక్రవారం భారత్ జాగృతి విద్యార్థి విభాగం(బీజేఎస్‌ఎఫ్) లోకి చేరారు. బీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమానికి జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి హాజరై కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు శ్రీకాంత్, ఈశ్వర్, చందు, భానుప్రకాశ్, పవన్‌సాయి, నరేష్‌నేత, సందీప్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



చిట్యాల: మండలంలోని గోపాలపూర్ గ్రామం నుంచి చల్లగరిగ వరకు 2.40లక్షల బీటీ రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గండ్ర దంపతుల చిత్రపటాలకు శుక్రవారం రైతులు, గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్, కుమార్ గణపతి పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి



మల్హర్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. పోషణ్ మాసం సందర్భంగా మండలంలోని కొండంపేట–1 సెంటర్‌లో పోషకాహారంపై సరస్వతి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు స్థానికంగా దొరికే ఆకుకూరలు, పాలు, జొన్నలు, రాగులు లాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. దీంతో రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పప్పులు, పాలు, గుడ్లు, జామ, బొప్పాయి పండ్లు తినడం వల్ల పిల్లలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కల్యాణి, సరిత, స్వర్ణలత, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



మల్హర్: అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. ఎస్‌వీఈఈపీ ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ ప్రవీణ్, అధ్యాపకులు నరేందర్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

భూమి పూజ

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలో భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) యూనియన్ బ్రాంచ్ కార్యాలయ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. బ్రాంచీ ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డిసత్యపాల్ హాజరయ్యారు. సింగరేణి కార్మికవర్గ హక్కుల కోసం బీఎంఎస్ ఆఫీస్ వేదిక కానుందని, కార్మిక ప్రయోజనాల కోసం బీజేపీ ఎప్పుడు తోడుగా ఉంటుందని, సింగరేణి కార్మికులు బీఎంఎస్ కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కీర్తిరెడ్డి కోరారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

ఏటూరునాగారం: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం, ఏటూరునాగారంలో పలువరు యువకులు, మహిళలు పార్టీలో చేరడంతో వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకం బీఆర్ఎస్ నాయకులకే ఇచ్చుకున్నారన్నారు. పేద ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, దేవేందర్, ఆయుబ్, గౌస్, పోగులలక్ష్మినారాయణ, గీయా, లక్ష్మయ్య, ముత్తయ్య, రాధిక పాల్గొన్నారు.



ఏటూరునాగారం: రామన్నగూడెంలో పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే సీతక్క

బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్

ఎస్ఎస్‌తాడ్వాయి: బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆపార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని భూపతిపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బడే రాంబాబు సోదరి పాపక్క, మడకం భద్రయ్య, కాటాపూర్ గ్రామానికి చెందిన ఇందరాపు లక్ష్మయ్యలు మృతి చెందగా వారి కుటుంబాలను నాయకులు, కార్యకర్తలతో కలిసి సీతక్క పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పాల కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్‌హుస్సెన్, సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, జిల్లా నాయకులు అరెం లచ్చుపటేల్, యూత్ మండల అధ్యక్షుడు కోడి సతీష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్దరెడ్డి, నాయకులు పులి నర్సయ్య, పులి రవి, లక్ష్మయ్య ఉన్నారు.

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలంలోని దుసెల్లిగూడెం గ్రామానికి చెందిన బొబ్బ మల్లారెడ్డి, ఎల్‌బీనగర్ గ్రామానికి చెందిన నల్లబోయిన కృష్ణారావు ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటక్రిష్ణ,



ఎస్ఎస్ తాడ్వాయి: పరామర్శిస్తున్న సీతక్క

శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంనాయక్, నాగేందర్‌రావు, సోమయ్య, జనార్ధన్, శ్రీకాంత్, చంద్రశేఖర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి మండల సాధనకు మద్దతు

ములుగు రూరల్: మల్లంపల్లి మండల సాధనకు శివారు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముకుమ్మడిగా శుక్రవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శివారు గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ.. అర్హతలు కలిగి ఉన్న మల్లంపల్లిని మండలంగా సాధించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తామని అన్నారు. 2018 ఎన్నికల సమయంలో జిల్లా కేంద్రంలో జరిగిన సభలో సీఎం కేసీఆర్ మల్లంపల్లిని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి మోసం చేయడం సరికాదని అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టి మండలం సాధించుకుందామని ముక్తకంఠంతో ప్రకటించారు.



మాట్లాడుతున్న నాయకులు

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం ఎస్సై అశోక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీసులకు తెలుపాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గుడుంబా విక్రయిస్తే చర్యలు



వాజేడు: అరెస్టు చూపుతున్న పోలీసులు

వాజేడు: గుడుంబాను తయారు చేసినా విక్రయించినా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని పేరూరు ఎస్సై రమేష్ హెచ్చరించారు. మండల పరిధిలోని పేరూరు గ్రామంలో శుక్రవారం ఆయన సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి ప్రతీ ఇంటిని సోదా చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. గుడుంబా మూలంగా ప్రాణాలకు ముప్పు ఉందని, కుటుంబాలు వీధిన పడే పరిస్థితులను తెచ్చుకోవద్దన్నారు. గ్రామనికి చెందిన తొర్రెం కాంతారావు ఇంట్లో 15 లీటర్లు గుడుంబా ఉండటంతో అతడిని అదుపులోకి తీసుకుని అతడిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేసునమోదు

ఏటూరునాగారం: మండలంలోని రొయ్యూర్ గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న పూతల సుమన్, డొంగిరి వెంకటేష్, వనపర్తి లింగమూర్తి, జాడి మల్లయ్య, కొండగొర్ల లక్ష్మీనారాయణ, కొండగొర్ల చంటి, డొంగిరి శేఖర్, డొంగిరి చక్రం, కొయ్యల సత్తమ్మలపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ రమేష్ గ్రామంలోని ఇళ్లలో తనిఖీలు చేయగా 260 లీటర్ల గుడుంబా లభించిందన్నారు. దీంతో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



ఏటూరునాగారం: వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ ఛాముండేశ్వరి



వాజేడు: జ్వరాలపై సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

ఏటూరునాగారం: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఏటూరునాగారం పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ చాముండేశ్వరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బెస్తవాడలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డెంగీ, మలేరియా జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్వరాలపై ఇంటింటా సర్వే

వాజేడు: మండలంలో జ్వరాల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. మండల పరిధిలోని మొరుమూరు కాలనీ, ఇప్పగూడెం గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి జ్వరాలపై ఆరా తీశారు. జ్వరాలతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొరుమూరు గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పంచాయతీ వ్యాప్తంగా మురుగు నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల ఉధృతిని నివారించడంలో భాగంగా ఆయిల్ బాల్స్ వేసినట్లు పంచాయతీ కార్యదర్శి చిడెం నరేష్ తెలిపారు. మొరుమూరు కాలనీ గ్రామంలో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, శ్రీనివాస్,



వాజేడు: ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

శేఖర్, కన్యాకుమారి, ఆశకార్యకర్త తదితరులు ఉన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

ఎస్ఎస్‌తాడ్వాయి: ఆరుగురి బెల్టుషాపు నిర్వహకులను బైండోవర్ చేసినట్లు ఎస్సై ఓంకార్‌యాదవ్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలోని నర్సింగాపూర్, తాడ్వాయి గ్రామాలకు చెందిన బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తున్న ఆరుగురిని తహసీల్దార్ తోట రవీందర్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు.



బైండోవర్ చేస్తున్న పోలీసులు

ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తులు



దరఖాస్తు సమర్పిస్తున్న కొత్త సురేందర్



దరఖాస్తు సమర్పిస్తున్న అనిల్ నాయక్

ములుగు రూరల్: భారతీయ జనతా పార్టీ తరుపున ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా శుక్రవారం రెండు దరఖాస్తులు నమోదయ్యాయి. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, బీజేపీ జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య అనిల్ నాయక్‌లు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కొత్త సురేందర్ మాట్లాడుతూ బీజేపీ నుంచి గతంలో లంబాడ, కోయ సామాజిక వర్గాల వారికి మాత్రమే టికెట్ కేటాయించారని ఈ సారి ఎన్నికల్లో ఆదివాసీ నాయకపోడులకు అవకాశం కల్పించాలని అన్నారు. 2004 నుంచి బారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘాలలో పని చేశానని అవకాశం కల్పించాలని అన్నారు. అనిల్ నాయక్ మాట్లాడుతూ.. ములుగు నియోజకవర్గం ఎస్టీ నియోజకవర్గం కావడంతో ములుగు నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు.

రామాలయంలో కుంకుమ పూజ



కుంకుమ పూజలో మహిళలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా మహిళలు దుర్గాదేవి అష్టోత్ర నామ పూజలు, కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు యల్లప్రగడ నాగేశ్వర్‌రావు శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ముత్తయిదువులు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న సీఐ బండారి కుమార్

వెంకటాపురం(కె): మండల పరిధిలోని సూరవీడు పంచాయతీ విజయపూరి కాలనీ సమీపంలోకి కొత్తపల్లికి వెళ్లే రహదారి సమీపంలో శుక్రవారం సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై అశోక్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులతో కలిసి ముమ్మరంగా వాహనాల తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల తారసపడితే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. ఈ తనిఖీల్లో సీఆర్‌పీఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు



ములుగు: ఫాగింగ్ చేయిస్తున్న కార్యదర్శి కిషోర్



వాజేడులో..

ములుగు: గ్రామంలో దోమల నివారణకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మండలంలోని జాకారం గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్, కార్యదర్శి కిషోర్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సిబ్బందితో శుక్రవారం పలు కాలనీల్లో ఫాగింగ్ చేయించారు. గ్రామస్తులు ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

వాజేడు: మండల పరిధిలోని ప్రగళ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఫాగింగ్ పనులను చేపట్టారు. ఇళ్లల్లోకి దోమలు రాకుండా నివారించడంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలి



అశోక్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

ములుగు: ఎస్సీవర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి శంకర్ హాజరై మాట్లాడారు. ఈ నెల 18 నుంచి 22 వరకు నిర్వహించనున్న పార్లమెంట్ అత్యవసర సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందెలా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఎస్సీ రిజర్వేషన్‌పై బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈఎంఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్యమాదిగ, నాయకులు జన్ను రవిమాదిగ, ఇరుగుపైడి మాదిగ, వావివాల స్వామిమాదిగ, కడప శ్యాం, గజ్జల ప్రసాద్‌మాదిగ, ఎంపెల్లి మహేశ్‌మాదిగ, కల్లేపల్లి మల్లేష్‌మాదిగ, రమేష్, మరాఠి రవీందర్, కుమార్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి

మంగపేట: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు వేమ సురేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ బైరి వీరస్వామికి శుక్రవారం వినతిపత్రం అందించారు. గత 30 సంవత్సరాలుగా స్థానికంగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు నివాసానికి మండలకేంద్రంలో ఇళ్ల స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి అందించాలని, ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, వర్కింగ్ జర్నలిస్టు ప్రధాన కార్యదర్శి వడ్ల శ్రీనివాస్, టీజేఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎర్రం స్వామి,



వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

నాయకులు వడ్లకొండ శ్రీనివాస్, మార్త సాంబయ్య, కురిమిళ్ల శ్యాం, మేడ ఆదినారాయణ, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి

కాటారం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లి సమష్టి కృషి చేస్తేనే మండలం మరింత అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు శాఖల వారిగా ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. మండలంలో అమలవుతున్న పథకాలు, లోటుపాట్లపై ప్రజాప్రతినిధులు అధికారులతో చర్చించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపుల నిర్వహణ, గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యులు సభలో ఆరోపించారు. ఎక్సైజ్ సీఐ సమావేశానికి ఎందుకు హాజరుకాలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ తీర్మానం చేయాలని పట్టుబట్టారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందడం లేదని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు నెలకొంటున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఉన్నారు.

కాళోజీ జయంతి వేడుకలు

వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రజా కవి కాళోజీనారాయణరావు జయంతిని నిర్వహించారు. కళాశాల ఆవరణలో కాళోజీ చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ములుగు : 9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. గణేష్ బాబు (S.R) : 9490002099, 7997958188
పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274